# శ్రీ కృష్ణ భగవాన్, గరుత్మంతుడి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**– నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీకి ఆహ్వాన పత్రిక అందించిన యాదవ నాయకులు**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రంలో శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భగవాన్ మరియు గరుత్మంతుడి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరగనుంది. ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 22వ తేదీన విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి 23వ తేదీన హోమం, 24వ తేదీన క్షీరాభిషేక హోమం దేవత ఆహ్వానం, జలాధివాసం అదేవిధంగా 25వ తేదీన కలశ అభిషేకం, మంత్రమూర్తి కుంభ వాహనం కార్యక్రమాలు ఉంటాయని 26వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని శ్రీ కృష్ణ దేవాలయ ఉత్సవ కమిటీ మరియు యాదవ సంఘం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ మరియు సంజీవ్ యాదవ్, ఎడ్ల నరేష్ యాదవ్ లకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించారు. ఐదు రోజులపాటు కోలాటాలు, భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునున్నాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ యాదమ్మ హలరాజ్, కాశన్న యాదవ్, విద్యాబాలన్ స్కూల్ కరస్పాండెంట్ ఎల్లయ్య తెలిపారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ.

మేకార్తి దినపత్రిక,
మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల 108 అంబులెన్స్ వాహనాలను జిల్లా సమన్వయకర్త సతీష్ తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు అలాగే వాహనం మరమ్మలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 108 సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్ భాగ్యమ్మ నరేందర్ కుమార్ , అనిల్, తరుణ్, అశోక్, శ్రావణ్ , కళ్యాణ్ , ప్రసాద్ , సూర్య, తదితరులుఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.



# నల్లమల అడవుల్లో అరుదైన నక్షత్రపు తాబేలు

**– అటవీ శాఖకు అప్పగించిన ఐటీడీఏ మెడికల్ ఆఫీసర్**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అభయ అరణ్యంలో అరుదైన నక్షత్రపు తాబేలు లభించింది. అయితే ఇప్పటివరకు ఈ జాతి తాబేలు నీ అటవీశాఖ అధికారులు కూడా ఎప్పుడూ గుర్తించలేదని తెలుస్తుంది. ప్రస్తుతం అటవీ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద మొత్తంలో గడ్డి దగ్ధం కావడంతో చిన్న జంతుజాలం ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన చోటుచేసుకుంది. దోమల పెంట (బ్రహ్మగిరి) నుండి అచ్చంపేటకు వస్తుండగా నల్లమల అటవీ ప్రాంతం మధ్యలో రోడ్డు దాటుతున్న భారీ పరిమాణంలో ఉన్న నక్షత్రపు తాబేలు ఐటిడిఏ మెడికల్ ఆఫీసర్ అయినటువంటి డాక్టర్ కళ్యాణ్ సాగర్ కు కనిపించింది. సమీపంలో మంటలు వ్యాపిస్తున్నాయని గమనించిన ఆయన వెంటనే తాబేలుని రక్షించి అచ్చంపేట అటవీశాఖ అధికారులకు అప్పగించారు. అంతరించిపోతున్న అరుదైన జాతికి చెందిన తాబేలును రక్షించి చురుగ్గా వ్యవహరించిన డాక్టర్ కళ్యాణ్ సాగర్ ను అడవిశాఖ అధికారులు ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ సుగూర్, ఎఫ్ ఎస్ ఓ నరేంద్ర అభినందించారు.

# ఇల్లందు మున్సిపాల్టి 20వవార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్ నిశాలువతో ఘనంగా సన్మానించిన.

**– ఎన్ఎచ్చ్ఆర్సిఆండ్ డబ్లూఈవో సభ్యులు.**



మేకార్తి దినపత్రిక,
బద్రాద్రి కోత్తగూడెం జీల్లా ఇల్లందులో జరిగె 20 వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జాతీయ అద్యక్ష చైర్మన్ ఎండి.మొహినుద్దీన్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి జాఫర్ గతంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజెషన్ లో బద్రాద్రి కోత్తగూడెం జీల్లా కార్యదర్శి గా పని చెసిపలు స్వచ్చంద కార్య క్రమాలు చేశాడని కాంగ్రెస్ పార్టి తరుపున ఇల్లందు మున్సిపాల్టి ఎన్నికల్లో 20వ వార్డు కౌన్సిలర్ గా పోటిచేసి గెలుపోందిన తరునంలో ఎన్ఎచ్చ్ఆర్సిఆండ్ డబ్ల్యూ ఈవో సంస్థ జాఫర్ చెసిన సేవలను కొనియాడుతు ప్రజలకు మరిన్ని సేవలు చేయ్యాలని తెలుపుతు ఆయనను శాలువాతో ఘనంగ సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదెర్ల రాదాగోవిందు.రాష్ట్ర ఆర్గనైజీంగ్ సెక్రటరి పాతకట్ల రవి బద్రాద్రి కోత్తగూడెం జీల్లా ఇంచార్జ్ కోడిపాక భూపాల్ ఖమ్మం జీల్లా ఉపాద్యక్షుడు మదగాని నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల వ్యాన్ పట్టుకున్న అశ్వాపురం సిఐ....

మేకార్తి దినపత్రిక,



మణుగూరు నుంచి మొరంపల్లిబంజర కు వెళ్తున్న పశువుల స్వాధీనం కేసు నమోదు...శనివారం తెల్లవారుజామున అశ్వాపురం టిడిపి సెంటర్ నందు మణుగూరు నుంచి అక్రమంగా మొరంపల్లి బంజర కు వాహనమునందు బంధించి తరలిస్తున్న 12 పశువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది పశువులను పాల్వంచ గోశాలకు తరలించడం జరిగిందనీ స్థానిక సిఐ అశోక్ రెడ్డి తెలిపారు..

# రియల్ విజన్ ఎల్లో షేపర్ టీం డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి బర్తడే వేడుకలు

మేకార్తి దినపత్రిక,
రియల్ విజన్ యెల్లో షేపర్ టీం డిప్యూటీ డైరెక్టర్ సంధ్య రాణి బర్డే సెలెబ్రేషన్స్ , సంధ్యారాణి ,జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన, బోయ వెంకట రమణ, రియల్ విషన్ ఏజీఎం ... ఉబ్బ రాజు సీజీమ్ మరియు, కే , రమేష్, మహేందర్,పార్వతి, శ్రీలత, పావని, ప్రవీణ్,అనిత,రాణి శోభ,తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న శ్రీమంతుడు

**– అన్నివేళలా అండగా ఉంటానని హామీ**

మేకార్తి దినపత్రిక,






నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని అన్ని రకాల సదుపాయాలను కల్పించి తన సత్తా చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే రంగాపూర్ కాలనీలోనే ఉట్ల కోనేరు దగ్గర నివాసం ఉంటున్న ఎస్. రాజు అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ ని దత్తత తీసుకొని తన సొంత ఖర్చులతో బిల్డింగ్ నిర్మాణం చేయించి ప్రతి తరగతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కార్టూన్స్ మరియు పెయింటింగ్స్ చేయించి పాఠశాల ఆవరణంలో బండలు వేయించి, స్కూల్ విద్యార్థులు ఆడుకోవడానికి ఆట సామాగ్రి అదే విధంగా బాత్రూమ్స్, విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ ఇలా అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. స్కూల్ విద్యార్థులకు బూట్లు, టై, బెల్ట్ లను పంపిణీ చేశారు. అంతేకాకుండా స్కూల్ పక్కనే ఉన్న భవిత సెంటర్ కి ఒక టీవీ కూడా ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆయన చేసే సేవలు వెలకట్టలేనివని అన్నివేళలా అండగా ఉంటానని మాకు హామీ ఇచ్చాడని స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది తదితరులు తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినందుకు ఆయనకు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అభినందనలు తెలిపారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**– 18 మందికి చివరగాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి మినీ ట్రావెల్స్, ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 18 మందికి గాయాలు కాగా లక్ష్మయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుండి బయలుదేరి దైవదర్శనానికి వెళ్తున్నారు. క్రమంలో మార్గ మధ్యలో గల మైసిగండి మరియు మద్దిమడుగు దేవస్థానాలకు వెళ్లి అనంతరం శ్రీశైలం బయలుదేరినట్లు తెలిపారు. శ్రీశైల ప్రధాన రహదారిలో గల వటవర్లపల్లి సమీపంలోని రాసుమల్ల బావి వద్ద ఎదురుగా వస్తున్న మహబూబ్ నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ సహాయంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను నిర్వహించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఈగలపెంట పోలీసులు తెలిపారు.

# సిఐ శ్రీనివాస్ కు రాయలగండి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక

**– బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా 20,000 రూ..విరాళం**

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్వామివారి కల్యాణానికి హాజరుకావాలని సిఐ శ్రీనివాసరావుకు రాయల గండి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వాన పత్రిక అందుకున్న అనంతరం రాయలగండి జాతర బ్రహ్మోత్సవాలకు నా వంతు సహాయంగా 20 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల గండి బ్రహ్మోత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు ఏనుపోతుల అనిల్, ఆసోది శేఖర్, పెరుముల జగన్, కుంద మల్లికార్జున్, ఏనుపోతుల అరుణ్ పాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు రక్షణ మహాసభల్లో పాల్గొన్న నాయకులు

మేకార్తి దినపత్రిక,
ఝరాసంగం మండలం లో బోరేగావ్ గ్రామంలో నిర్వహించిన యేసుక్రీస్తు రక్షణ సువార్త మహా సభలో ముఖ్య అతిథిలు గా హజరైన నూతన సర్పంచులు శుక్రవారం రాత్రి ఝరాసంగం మండలం బోరెగామ గ్రామంలో ఎర్పాటు చేసిన యేసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలో మండల ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు ప్రార్ధనలో పాల్గొనడం జరిగింది...ఈ కార్యక్రమములో సర్పంచులు నాగేంద్ర పాటిల్, అభిలాష్ రెడ్డి,రవి పాటిల్, శివమణి పాటిల్, సోహెల్,అమృత్, జైరాజ్ , ఇమ్రాన్ మరియు నాయకులు మాజీ సర్పంచ్ జగదీశ్వర్,నాగన్న న్యాయవాది షకీల్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

**– నాణ్యత మైన విద్యను అందించాలని తల్లిదండ్రుల సూచన**

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు అదేవిధంగా విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారాన్ని కూడా పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుండేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నామని, వారికి మంచి విద్యను అందించి, వారి భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపించి ఉన్నత శిఖరాలకు చేర్చడమే మా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో కౌన్సిలర్ లకు సన్మానం

మేకార్తి దినపత్రిక,
ఆర్మూర్ లో మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో కౌన్సిలర్ లకు ఘనంగా సన్మానం చేశారు. 35వార్డు కౌన్సిలర్ సడక్ వినోద్, 3 వ వార్డ్ కౌన్సిలర్ యమాద్రి భాస్కర్ - కవిత,34 వార్డ్ కౌన్సిలర్ నర్మే నవీన్,33 వ వార్డ్ కౌన్సిలర్ సుమన్- రాణి,13 వ వార్డ్ కౌన్సిలర్ కోడిగేల మల్లయ్య,9 వ వార్డ్ కౌన్సిలర్ పోచంపాడ్ శ్రీనివాస్,12 వ వార్డ్ కౌన్సిలర్ తాటి హనుమంతు- నీలిమ. మున్నూరు కాపు పటేల్ అధ్యక్షుడు చంద్ర శేఖర్, మరియు దేవి దాస్,పెంట జలంధర్,లక్ష్మి నర్సయ్య,గజ్జి శ్రీనివాస్,లక్ష్మణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



